క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



కొత్తకోట రూరల్: కొత్తకోటలో విలేకరిగా పని చేస్తున్న శ్రీనివాసులుచారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఛత్రపతి వాకింగ్ క్లబ్ సభ్యులు హైదరాబాద్ వెళ్లి శ్రీనివాసులు చారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.41వేలు ఆర్థికసాయం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్టార్ రాంరెడ్డి, స్టార్ ఆంజనేయులు, యాదయ్యసాగర్, డైరెక్టర్ భాస్కర్, రాంచంద్రారెడ్డి, రాజుయాదవ్, దస్తగిరి, గండు రవిందర్‌గౌడ్, ఆటో అంజి తదితరులు ఉన్నారు.

ఆరేపల్లిలో సినీనటుల సందడి



ఆత్మకూర్: నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని ఆరేపల్లిలో శుక్రవారం రాత్రి ప్రముఖ సినీనటుడు రంగరాజన్, బుల్లితెర ఆర్టిస్టులు సత్తిపండు, గుండుమూర్తి హాజరై సందడి చేశారు. కార్యక్రమంలో కోటేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏటీ లక్ష్మణ్, దేవేందర్, గోవర్ధన్, బాలస్వామి, ఆనంద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత



కొత్తకోట రూరల్: పెద్దమందడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. బాధితులు పెద్దమందడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరీ చేసి, శుక్రవారం ఎస్‌ఐ యుగంధర్‌రెడ్డి బాధితులకు అప్పగించారు.

సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్స్ అందజేత



కొత్తకోట రూరల్: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రకటించిన మహాలక్ష్మీ పథకం లబ్ధిదారులకు రూ.500కే సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులోని రాఘవేంద్రకాలనీలో లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌జె. బోయేజ్ అందజేశారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పీజే బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, పి.మోహన్‌రెడ్డి, నాగరాజు, నరేందర్‌సాగర్, లక్ష్మయ్యయాదవ్, సుభాష్, పెంటన్నయాదవ్, రమేష్‌సాగర్, రాములుయాదవ్, శ్రీకాంత్‌సాగర్ ఉన్నారు.

రాజా కృష్ణదేవరావుకు సన్మానం

వనపర్తి టౌన్: వనపర్తి సంస్థానాధీశుల వారసుడు రాజా కృష్ణదేవ్‌రావును శ్రీరంగనాయక స్వామి పల్లకీ సేవ సేవకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాసుదేవమ్మ తోటలో సన్మానించారు. రాజుల కాలం నుంచి తమ కుటుంబాలు రాజా వంశీయుల సేవల్లో భాగంగానే పల్లకీ సేవ చేస్తుస్తుండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా రాజా కృష్ణదేవ్‌రావు తమతో సమయం గడపడం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అంశాలపై చర్చించడంపై హర్షించాల్సిన విషయమన్నారు. క్షేత్రస్థాయిలోని ప్రజలతో మాట్లాడితేనే ఆలయ అభివృద్ధికి మెరుగైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని రాజాకృష్ణదేవ్‌రావు అన్నారు. కార్యక్రమంలో రాజా ట్రస్ట్ నిర్వాహకులు యోగానందారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



దుప్పల్లిలో..



ఖిల్లాఘనపురంలో..

పాడి పంటలతో దీవించమ్మా..



అమరచింతలో..



గోపాల్‌పేటలో పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పాడి, పంటలు సమృద్ధిగా పండి తమ కుటుంబాలను సంతోషంగా ఉండాలని కోరుకుంటూ భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు కుంకుమార్చనలు చేశారు. దాతలు, ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం వితరణ చేశారు.



ఆత్మకూర్‌లోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తులు



ఆత్మకూర్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు



కొత్తకోట వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



పెబ్బేరులో చౌడేశ్వరి ఆలయంలో..



ఏదుల ఆంజనేయస్వామి పాత ఆలయంలో..

రామ రామ రామ ఉయ్యాలో...



అమరచింతలో బతుకమ్మ సంబురాల్లో మహిళలు

ఆత్మకూర్: ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పట్టణంలో శుక్రవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్డెమ్మలు ఆడారు. స్థానిక వాసవీ మాత, నీలకంఠేశ్వరుడు, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, కేశవనగర్, భార్గవీనగర్, శివాజీనగర్, వాల్మీకినగర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలను సంబురంగా నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పూజలు చేశారు

అమరచింత: సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని పట్టణంలోని రాంనగర్‌లో దశమి కట్ట వద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసుకుని దశమికట్ట వద్దకు తీసుకొచ్చి గౌరమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలతో కోలాటం, బొడ్డెమ్మలు ఆడారు. కార్యక్రమంలో నిర్వాహకులు మేర్వరాజు, భాస్కర్ పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లోని వాసవీమాత ఆలయంలో..



ఆరేపల్లిలో..

బీజేపీ బలోపేతానికి కృషి



నియామకపత్రం అందజేస్తున్న జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు

వనపర్తి రూరల్: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన గౌడుగు వెంకటస్వామి నియామకం చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కార్యాలయంలో ఆయనకు జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనడం, క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేయడం బలహీన వర్గాల్లో పార్టీని విస్తరింపజేశారు. శ్రీరంగాపురం మండల బీజేపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పని చేశారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసుగౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, పెబ్బేరు ఉమ్మడి బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే రోగాల కట్టడి



దుప్పల్లిలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



కల్వరాలలో..

పాన్‌గల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలను కట్టడి చేయొచ్చని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వలతో దోమలు వృద్ధి చెంది రోగాలు సంభవిస్తాయని, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శాంతమ్మ, రాంచందర్, మదన్‌గోపాల్, జయలక్ష్మి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ విధిగా పాటించడం వల్ల అంటువ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని మండల వైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. ప్రత్యేక డ్రై డే సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన కల్వరాలలో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, పాత సామాన్లలో నీరు నిల్వ ఉంటే అవి దోమలకు నిలయాలుగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటితో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ భానుమతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మదనాపురం: మండలంలోని దుప్పల్లిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నిల్వ నీటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌టీ రతన్, ఏఎన్‌ఎం శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్ తారమ్మ, ఆశా వర్కర్లు జిలేఖ, సలీమా,వలీమా ఉన్నారు.

ఖిల్లాఘనపురంలో మెగా వైద్యశిబిరం



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మెగా వైద్య వైద్య శిబిరం నిర్వహించారు. మండలానికి చెందిన సాయిచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలోఎస్‌వీఎస్ ఆస్పత్రి వారు నిర్వహించిన వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆప్తామాలజీ తదితర 14 రకాల వ్యాధులకు సంబంధించి వైద్యాధికారి భరత్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో 14 మంది వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కావల్సిన మందులను ఉచితంగా అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ఎస్‌వీఎస్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ శిబిరంలో మొత్తం సుమారు వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి, సాయిచరణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది యువకులు రక్తదానం చేశారు.

మహాసభలను జయప్రదం చేయాలి

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10 తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లితండా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బాల్యానాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు ప్రతి కుటుంబం నుంచి తోచిన విధంగా విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జంబులయ్య, సోమ్లానాయక్, రవి నాయక్, తులసీరాం, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సమస్యలపై నిరంతర పోరాటం



బొల్లారంలో రాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వీపనగండ్ల: ప్రజల బాగు కోసం అహర్నిశలు పనిచేసిన సీపీఎం జిల్లా నాయకుడు, జన విజ్ఞానవేదిక జిల్లా మాజీ అధ్యక్షుడు, రిటైర్డ్ హెచ్‌ఎం రాములు ఆశయాల కోసం పనిచేస్తామని సీపీఎం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు బొల్లారం గ్రామంలో రాములు స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. రాములు కుమారుడు విక్రమ్, భార్య వెంకటేశ్వరమ్మ, సీపీఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు రాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు ఆయన చేసిన సేవలను పలువురు కళాకారులు ఆటపాటల ద్వార వివరించారు. కార్యక్రమంలో కళావతమ్మ, శ్రీరాం, గోపాల్, రమేష్, చల్మారెడ్డి, కుర్మయ్య, కాకం బాలస్వామి పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీకి చెందిన కోమలకల్లా శివ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 6న దొంగతనం చేశారు. అదేరోజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా శుక్రవారం ఉదయం మండలంలోని సంకిరెడ్డిపల్లి శివారులో గుంపుగట్టు వద్ద అనుమాస్పదంగా బైక్‌పై వెళ్తున్న బుడగజంగం రామకృష్ణ, అతడి భార్య మౌనికను పట్టుకుని విచారించారు. దీంతో విద్యానగర్ కాలనీలో, పాలెం గ్రామంలోని ఓ ఇంట్లో దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. వారి నుంచి 1.6గ్రాముల బంగారం వస్తువులు, 1.5కేజీల వెండితో పాటు రూ.1,00,350నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అనంతరం కోర్టులో హాజరు పర్చగా జడ్జీ నిందితుడికి 14రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు.

‘సనాతన ధర్మాన్ని రక్షించుకోవాలి’



కార్యక్రమానికి హాజరైన కరసేవకులు

ఖిల్లాఘనపురం: సనాతన ధర్మాన్ని కాపాడాల్సి బాధ్యత ప్రతి హిందువుపై ఉందని విభాగ్ కార్యవాహ పత్తికొండ రామన్న అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు కావస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని పురవీధుల్లో స్వయం సేవకులతో పతసంచాలన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పద్మశాలీ కల్యాణ మండపంలో పతసంచలన్ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి వరకు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం హిందువులుగా అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు.